RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 278 పేజీలు - 09 ఆదివారం 31 ఆగస్టు 2025

## మరో ఏడుగురు మావోల లొంగుబాటు



**తొలి అక్షరం/ములుగు,ఆగస్ట్30:** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగి పోయారు. వీరిలో ఏరి యా కమిటీ– సభ్యుడు తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు



2లో

## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్..!



2లో




## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం

పరమ సముద్రం సభలో చంద్రబాబు నాయుడు

**తొలి అక్షరం/కుప్పం, ఆగస్టు 30:**రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు– చెరువులు ఉన్నాయి. మిగతా2లో...



## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన‌ల పేర్లు సిఫార్సు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ– అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. మిగతా2లో...



## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ మిగతా2లో...

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో మిగతా2లో...





## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 30:**ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

ఎరువుల కొరతపై విమర్శలు

పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం మిగతా2లో...

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 30:** ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 30:** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా మిగతా2లో...

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**తొలి అక్షరం/వాషింగ్టన్, ఆగస్టు 30:** డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి పేజీ తరువాయి)

జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంధ్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తంగ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 ని.లు ఉంటుంది.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్ బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను రెచ్చగొడు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరి యా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళ నకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు. శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)




వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# నాలుగు రోజుల నుండి యూరియా కరువు

**● రైతులను పట్టించుకునే నాథుడు కరువు.. ● అన్నదాతలు కష్టాలు ● బుకాయిస్తోన్న ప్రభుత్వం.. ● అవసరానికి యూరియా అందకనే అవస్థలు..**





తొలి అక్షరం/నరసింహుల పేటఆగస్టు 30: మండల కేంద్రంలో పిఏసిఎస్ కేంద్రాల వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన గత నాలుగు రోజుల నుండి యూరియా బస్తాలు రాకపోవడంతో రైతులు నిరాశతో వెళ్లిపోయారు కర్షకులకు యూరియా కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. వానాకాలం సీజన్‌లో పంటల సాగును పండుగలా సాగిద్దామనుకున్న వారికి తీవ్ర నిరాశే ఎదురవుతోంది. పంట కాలానికి సరిపడా యూరియా అందు బాటులో లేకపోవడంతో చేతికి తగిన తం యూరియా సంచులు అందకపో వడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. మండల కేంద్రంలోని అన్ని గ్రామాలు వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి అనేక చోట్ల కొరత వేధించింది. నెలన్నర రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికార పార్టీ నేతలెవ్వరూ పట్టించుకోవడం లేదు. మండల కేంద్రానికి ప్రస్తుతానికి యూరియా సమస్య వెలుగు చూడకపోగా బారులు తీరిన రైతులు దుస్థితి యూరియా అవసరాన్ని తేటతెల్లం చేస్తోంది. సమయాను కూలంగా యూరియా సైప్లె చేయకపోవడంతో తీవ్రమైన కొరత ఏర్పడి ఒకేసారి రైతులంతా ఎరువుల కోసం పాట్లు పడాల్సిన వస్తోంది. కేసీఆర్ హయాంలో యూరియా ఇబ్బందులు అన్నవే కనిపించలేదు. సాగు కు ముందే స్టాక్ అందుబాటులో ఉండేది. దీనికి అదనంగా బఫర్ స్టాక్ సైతం రైతుల అవసరాలను తీర్చేందుకు పెట్టుకునేది. కానిప్పుడు ప్రభుత్వానికి వ్యూహం లేకుండా పోయింది. రైతుల అవసరాలకు తగ్గట్లుగా యూరియాను సమయానుకూలంగా అందివ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందడంతో అన్నదా తలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని మండల రైతులు పలు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

# గడ్డి మందుతో వరి పంటను దగ్ధం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**● ఎంఏ ఇగ్బాల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం కొలనుపాక రోడ్డు పర్రె మైసమ్మ ప్రాంతంలోని రైతు కందగడ్ల శీనుకు సంబంధించిన వరి పంటను గడ్డి మందు కొట్టి వరిపంటను కాల్చిన వ్యవసాయ క్షేత్రాన్ని శనివారం రోజు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేసి రైతుకు నష్టం చేసిన దుండగులను అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.రైతు కందగట్ల శీనును వివరాలు అడగగా అతను 1971లో ప్రభుత్వం తన తండ్రి పేరున సర్వే నెం 1114/15 లో 11 గుంటల భూమి అసైన్డ్ చేసిందని గత 11 సంవత్సరాలుగా ఆ భూమిలో తను సేద్యం చేస్తున్నట్టుగా రైతు సిపిఎం నాయకులకు తెలిపాడు. గత కొన్ని రోజులగా కొంతమంది వ్యక్తులు వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని గత వారం క్రితం తన భూమికి ఏర్పాటుచేసిన కంచెను కడీలను ధ్వంసం చేశారని తన పొలం గట్టులో పాతిన చెట్లు అరటి, బొప్పాయి దాదాపుగా 5 నుండి 6 ఫీట్లు ఎత్తుకు పెరిగినవాటిని నరికి పక్కన పడేశారని రైతు వాపోయాడు. దీనికి సంబంధించి ఆలేరు పోలీస్ స్టేషన్లో తను ఫిర్యాదు చేశానని అయినప్పటికీ శు క్రవారం రోజున తను లేని సమయంలో వచ్చి గడ్డి మందు చల్లి తన పంటను నాశనం చేశారని సిపిఎం నాయకులు ముందు విలపించాడని వారు అన్నారు భూమికి సంబంధించిన ఎలాంటి తగవులు ఉన్నా అది చట్టరీత్యా సంబంధిత రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని అలా కాకుండా దౌర్జన్యానికి పాల్పడి డబ్బు అహంకారంతో పేద రైతు పొట్ట కొట్టి భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు చర్యలు తీసుకోని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, మోరిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, ఎండి ఖలీల్, కొండ సహదేవ్, పరశురాములు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో పౌర హక్కుల దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమాన హక్కులు, స్వేచ్ఛను అనుభవించేందుకు అవకాశం కల్పించే రోజే సివిల్స్ రైట్స్ డే అన్నారు. గ్రామంలో జాతి, వర్ణ, మతం,లింగ భేదాలకు అతీతంగా అందరూ సమానులే అన్నారు. మానవ విలువలను గుర్తు చేసుకొని వివక్షరహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామంలో అందరూ పిల్లలు విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. గ్రామంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించినారు, అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే వారిని సన్మానించారు. గ్రామ ప్రజలు వారి సమస్యల గురించి కలెక్టర్ కు తెలపడం జరిగింది. గ్రామానికి వచ్చే కరెంటు లైన్ ఫీడర్ మార్చాలని,ఎస్సీలకు ఇచ్చిన సీలింగ్ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసుకొని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది.ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న మంచి నీళ్ల ట్యాంక్ తొలగించాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామంలో మురుగునీరు వ్యవస్థ సరిగా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీని తదుపరి మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలతో కలిసి సహ పంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్రెసుదర్శన్ జిల్లా ఎస్సీ ఎస్టీ డివిఎంసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు భూక్యా పద్యా కుటుంబానికి బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనీత ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం పిర్యాతండా గ్రామానికి చెందిన భూక్యా పద్యా ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ఆలేరు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తాపురం తాజామాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు భూక్య వినాయక్, మాజీ వార్డ్ మెంబర్ భూక్యా పీక్ల నాయక్,భూక్య మధు నాయక్, భూక్య పంతుల్య నాయక్, తేజావత్ నరసింహ నాయక్, భూక్య రమేష్ నాయక్, అశోక్ నాయక్, నవీన్ నాయక్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బూషి మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీ దళితులకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 6 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములు రియల్ ఎస్టేట్ కబ్జాదారుల పాలై పేదలను మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇట్టి భూములను వెంటనే రెగ్యులరైస్ చేసి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న అర్హులకు వెంటనే ఫండ్ చెల్లించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ అభయ హస్తం క్రింద దళితులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమాల అమలుకై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎమ్మార్వో ఆఫీసుల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ళ రమేశ్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, ఆలేరు మండల అధ్యక్షులు భైరపాక సురేష్, మోట కొండూరు మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, ఆత్మకూరు మండలాధ్యక్షులు బొట్ల అనిల్, కలకుంట్ల రమేష్, యాదగిరిగుట్ట మండలం ప్రధాన కార్యదర్శి కుమార్, బొట్ల పరమేష్, ముద్దేపాక కృష్ణ, రామచెర్ల సిద్ధులు, బోగారం మురళి, బొట్ల సురేష్, నల్ల తిరుమలేష్, ముద్దేపాక రత్నాకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం


తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు30:ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్స వంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలో అత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రంపై మరియు పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్డీ పట్టాను పొందిన సందర్భంగా శనివారం రోజున వారికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి మరియు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు. కార్యదర్శులు దొంతరబోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి మరియు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్లు తండ్రి మరణించడం జరిగినది. వారి పార్థివదేహాన్ని చూసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన భువనగిరి తాజామాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ గ్రామంలో ఘనంగా విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు

**ఆ ఏకదంతునికి ఘనంగా నాలుగవ రోజు పూజ కార్యక్రమాలు**

**గణపతి పూజ నిర్వహించిన గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**

**పాల్గొన గ్రామ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు**





తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 30: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో గల శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు దంపతులు, మహేష్ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు రాఘవ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఆ గణపయ్యను స్మరిస్తూ ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఆయన చల్లని చూపులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని. నవరాత్రి ఉత్సవాలను ఇలాంటి విగ్నాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజలు జరగాలని అలాగే మంచి వర్షాలు కురుస్తున్న ఈ శుభ సందర్భంలో పచ్చని పాడిపంటలతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని మనసా వాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు,సీనియర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నేతలు రమేష్, నరసింహ, యాదగిరి,శంకర్, నాగేష్,మల్లయ్య, భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలో పాల్గొన్నారు.

# గణేష్ ఉతచవ కమిటీ సబ్యులకు సలహాలు సూచనలు ఇచ్చిన ఎస్సై పిల్లల రాజు



తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 30: దంతాలపల్లి మండలంలోని వివిధా గ్రామాలలో గణేష్ విగ్రహాలు పెట్టిన గణేష్ ఉతచవ కమిటీ సబ్యులతో శనివారం రోజు పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు తగు సలహాలు జాగ్రత్తలు,సూచనలు ఇవ్వడం జరిగింది.నిమార్జనం రోజు ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా తీస్కోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ హై సౌండ్ స్పీకర్స్, డీ జే బాక్స్ లు పెట్టరాధాని, నిమార్జన సమయంలో చెరువుల ధగ్గరలో తీస్కోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించినారు. ఇట్టి సమావేశంలో తహసీల్దార్ సునీల్ రెడ్డి ,ఎంపీడీఓ విజయ ,ఎలెక్ట్రికల్ AE ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంధి పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితాపై ఆఖిల పక్ష నాయకులతో సమావేశం

**- మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జె రాములు నాయక్ ఆధ్వర్యంలో..**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు30:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాములు నాయక్ అధ్యక్షతన సర్పంచ్, వార్డ్ సభ్యుల పోలింగ్ స్టేషన్ల మరియు ఓటర్ల జాబితాపై ఆఖిల పక్షం నాయకుతో సమావేశం ఏర్పాటు చేసి నాయకుల నుంచి పలు సలహాలు సూచనలు తీసుకుని వారికి అవగాహన కల్పించారు. ఎంపిఓ జె పద్మావతి, సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, ఆఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి,ముద్దసాని సిద్దయ్య, రచ్చ గోవర్ధన్, యాస ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బొబ్బల పద్మారెడ్డి,కోరే బిక్షపతి,మజ్జిగ నరేష్, దోంతరబోయిన భాస్కర్, పాల్గొన్నారు.

# రామ్ దయాకర్ రెడ్డి దంపతులను సన్మానించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30: యాదాద్రిఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దయాకర్ రెడ్డి-అనురాధ దంపతులను శనివారం రోజున పదవి విరమణ సందర్భంగా సన్మానించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయం వద్ద ఘనంగా అన్నదానం

**- శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి**

తొలి అక్షరం/నర్సంపేట ఆగష్టు 30: గణపతి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో పోచమ్మ దేవాలయం వద్ద యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం, దాత శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి పాల్గొని గణపతి పూజా అనంతరం భక్తులకు అన్న ప్రసాదం చేసి అందరూ సుభిక్షంగా ఉండాలని గణేష్ న్ని ఆయన కోరుకున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి గణపతి యువజన సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల హెచ్చ్ఎం రామ్ దయాకర్ రెడ్డి పదవి విరమణ సన్మానించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రామ్ దయాకర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా రామ్ దయాకర్ రెడ్డి దంపతులను సన్మానించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ (143) మండలాధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మజ్జిగ లక్ష్మణ్ పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాఘవాపురంలో పౌర హక్కుల దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాఘవాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం శనివారం రోజున నిర్వహించడం జరిగింది. ఇందులో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. తహశీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

## మృతుని పార్థివదేహాన్ని చూసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్లు తండ్రి మరణించడం జరిగినది. వారి పార్థివదేహాన్ని చూసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన భువనగిరి తాజామాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వరద నీటిలో పడిన వ్యక్తిని కాపాడిన ఎస్‌డిఆర్ఎఫ్ బృందం

### - అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** లక్ష్మాపురం గ్రామం , రామన్నపేట మండలనికి చెందిన కానుకుంట్ల మత్యగిరి తండ్రి యాదయ్య , వయస్సు: 24సం, కులం: మాదిగ, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్ అను అతను నిన్న సాయంత్రం అందాజా 07.00 గంటల సమయం లో లక్ష్మాపురం గ్రామశివారు లో ఉన్న మూసి బ్రిడ్జి మీద నుండి త్రాగిన మైకంలో తనంతట తానుగా దూకగా విషయం తెలుసుకున్న రామన్నపేట పోలీసు వారు వెంటనే మూసి బ్రిడ్జి దగ్గరికి వెళ్ళి రెస్క్యూ ఆపరేషన్ ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది తో కలిసి రెస్క్యూ ఆపరేషన్ చేసి అతనిని జాగ్రతగా బయటకు తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి రామన్నపేట సిఐ ఎన్ వెంకటేశ్వర్లు ఎస్సై డి నాగరాజు బృందం ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలి

- బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి
- టీపీసీసీ ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్



**పెద్దవంగర: ఆగస్టు 30(తొలి అక్షరం):** యాదవులు రాజకీయంగా ఎదగాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మహబూబాబాద్ లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరిగిన యాదవ,గొల్ల,కురుమల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న యాదవ గొల్ల కురుమ సామాజిక వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 5 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యశోద గార్డెన్ లో జరిగే యాదవ గొల్ల కురుమల సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించి,.యాదవ బాంధవులందరికీ పిలుపునిచ్చారు. మహాభారతంలో పాండవుల వైపు ధర్మం ఉందని భావిస్తూ శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన ఉండి గెలిపించిన మార్గాన్ని సమాజం ఆలోచించిందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలోచించి బీసీల వాటా బీసీలకే చెందాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీసీల పక్షాన నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నారని యాదవ సోదరులందరూ తప్పకుండా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ సూత్రపు రాజు యాదవ్, ఓబిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకల శివ యాదవ్, నాయకులు చెవిటి సధాకర్ యాదవ్, రాసాల సమ్మయ్య యాదవ్, రెడ్డబోయిన గంగాధర్ యాదవ్, బొమ్మరబోయిన రాజు యాదవ్, భారీ వెంకటనారాయణ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రమేష్ యాదవ్, సుభాష్ యాదవ్, కుమారస్వామి యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రతీ ఒక్కరి సహకారం అవసరం

- ఎంపీడీవో రాములు, ఏ ఎం ఓ జానీ ఆష్టన్






**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట లో మండల స్థాయి టి ఎల్ ఎం మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ప్రారంభించి ప్రదర్శన తిలకించారు.. అనంతరం ముగింపు సమావేశానికి ఎంపీడీవో రాములు ఏ ఎం ఓ జానీ ఆష్టన్, ముఖ్య అతిధులుగా హాజరయ్యి గెలుపొందిన విజేతలకు బహుమతులందించి మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కృత్యాధార భోధనతో చక్కని బోధనందిస్తున్నారని ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా తమ తమ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రయత్నించాలని కోరారు మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీహిందూ కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, కాంప్లెక్స్ హెచ్ఎం లు స్వామి, శేఖర్, శేషాచారి, రిసోర్స్ పర్సన్ లు యు భిక్షమయ్య, బి రాములు, పాల్వంచ హరికిషన్, ఎస్ ఏ రహీం, కోటేశ్వర్, అనిల్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు .

## మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమైన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**తొలి అక్షరం/మిర్యాలగూడ, ఆగస్టు 29:** వేములపల్లి మండలం లో గల వివిధ జాతీయ/ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు/కార్యదర్శులు చే రానున్న స్థనిక-సంస్థల ఎన్నికల దృష్ట్యా శనివారం మద్యాహ్నం 2-30 గంటలకు మండల పరిషత్ కార్యాలయము వేములపల్లి నందు రాష్ట ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు ఓటర్ లిస్టులు పోలింగ్ స్టేషన్ల పై సహాయ ఎన్నికల అధికారి ,ఎంపీడీఓ జితేందర్ రెడ్డి అద్యక్షతన ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశము నకు సబ్-కలెక్టర్ మిర్యాలగూడ డివిజన్ హాజరైనారు. ఇట్టి సమావేశమునకు వివిధ జాతీయ/ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు/కార్యదర్శులు హాజరై మండలంలో స్థానిక-సంస్థల ఎన్నికలు సజావుగా జరుగుటకు సలహాలు, సూచనలు చేసినారు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో ఒకే కాంప్లెక్స్ పరిధిలో ఉండేలా, వార్డుల వారిగా ఓటర్ల బై-ఫర్కేషణ్ లో సమతుల్యత ఉండేలా చూడాలని, ఒకే కుటుంభం ఓట్లు ఒకే వార్డు పరిదిలో ఉండేలా చూడాలని కోరటం జరిగింది. ఇందుకు . సబ్-కలెక్టర్ మిర్యాలగూడ డివిజన్ సహాయ ఎన్నికల అధికారిఎంపీడీఓ జితేందర్ రెడ్డిఎన్నికల నియమావళి ప్రకారము నిబందనల మేరకు చర్యలు గైకోనబడునని తెలియచేసినారు.



## వడ్డేపల్లి చర్చి సర్కిల్లో బార్ షాపు అనుమతి రద్దు చేయాలి



**తొలి అక్షరం/హనుమకొండ, ఆగస్టు 30 :** హనుమకొండలోని వడ్డేపల్లి చర్చి సర్కిల్ లో ఏర్పాటు చేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ అనుమతిని వెంటనే రద్దు చేయాలని జై భీమ్ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్ కుమార్, వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్ (జెకె) లు డిమాండ్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లి చర్చి సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ భవనం ముందు జై భీమ్, వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేపల్లి చర్చి జంక్షన్ లో బార్ అండ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేస్తే శాంతిభద్రతకు విఘాతం కలుగుతుందని అన్నారు. చర్చి జంక్షన్ తో 5 చర్చిలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా వడ్డేపల్లిలో మహిళా పీజీ కాలేజీ తో పాటు బాలికల జూనియర్ కళాశాల ఉందని ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఆకతాయిలు, మద్యం బాబులు వేధించే ప్రమాదం ఉందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు బార్ షాప్ అనుమతిపై పున పరిశీలన చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజ్, వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు ప్రసంగి, సుదర్శన్, పీటర్, ప్రభాకర్, భాస్కర్,పిలిఫ్స్, చార్లెస్, కుమార్, రాజు లతో పాటు బిజెపి డివిజన్ అధ్యక్షుడు నల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కూరగాయల ధరలు.. సామాన్యులు బెంబేలు

- కొనలేని పరిస్థితిలో పేద ప్రజలు
- వామ్మో ఇంత ధరల కూరగాయలు



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 30:** అకాల వర్షాల కారణంగా నరసింహుల పేట మండల కేంద్రంలో సంతలో కూరగాయల ధరలు భగ్గుమంటుంటున్నాయి.దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై చెప్పుకోలేని భారం పడుతోంది. కనీసం ఉన్నంతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో వెజిటెబుల్స్ ధరలను చూసి అవాక్కవుతన్నారు. ఇక చేసేదేమి లేక సంతలో వెళ్లిన వినియోగదారులు తక్కువ మోతాదులో కూరగాయలు కొనుగోలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు.వాతావరణంలో అనూహ్య మార్పుల కారణంగా కూరగాయల దిగుబడి పూర్తిగా పడిపోయింద. దీంతో ధరలు విపరీతంగా పెరిగాయి. మామూలు రోజుల్లో సంత మరియు మార్కెట్‌కు వెళ్లిన వారు కిలోల చొప్పున చేసేవారు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రతి ఒక్కరు అర, పావు కిలోల చొప్పున కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి ధరలు కూడా పెరిగాయి. ధరలు పెరగడంతో ఎవరూ కూరగాయలు కొనేందుకు రావడం లేదంటూ వ్యాపారాలు గగ్గోలు పెడుతున్నారు.టమాట కిలోల ధరలురూ.50 బీరకాయ రూ.80.కాకరకాయ రూ.60 వంకాయ రూ.60 చిక్కుడుకాయ రూ.40 ములక్కాయ రూ.150 బెండకాయ రూ.60, దొండకాయ రూ.60, సొరకాయ రూ.30 రూ.క్యారెట్ రూ.60, బీట్‌రూట్ రూ.60, పచ్చిమిర్చి రూ.80 కోత్తిమీర రూ.200, పాలకూర రూ.80 తోటకూర రూ.60వాటితో పాటు అల్లం రూ.100, ఉల్లిపాయలు రూ.150 ఉల్లిగడ్డ రూ.35 కోడి గుడ్లు డజన్ రూ.80గా ధరలు పలుకుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇలా కూరగాయల ధరలు పెరుగుతూ పోతే పేద, మధ్య తరగతి కుటుంబాలు బతకడం కష్టమేనని పలువురు అంటున్నారు. నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు తగ్గించి ప్రజలపై భారం పడకుండా చూడాలని సామాన్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మిద్దాం నెక్కొండ మండల అభివృద్ధి అధికారి వడ్లూరి ప్రవీణ్ కుమార్




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ సెక్రెటరీ పి నరేష్, అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల అభివృద్ధి అధికారి వడ్లూరి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలవాలని, అంబేద్కర్ కలలు కన్నా సమాజం కోసం, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేయాలని, అసమానతలను తొలగించాలని,సమ సమాజ నిర్మాణం కోసం సమాజాన్ని చైతన్య పరచాలని, ఆర్థిక, రాజకీయ,సామాజిక అభివృద్ధిలోముందుండాలన్నారు, ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామన్నారు అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది, ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పల్ల కొండ రవి, వరంగల్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హేమలత, ఏపీఎం ఆర్ కిరణ్ కుమార్, హెచ్ డబ్ల్యు ఓ ఎన్ రాజేంద్రప్రసాద్, ఆర్ ఐ హెచ్ నరేందర్, ఏ ఈ ఓ ఎన్ కిరణ్మాయి, సిసి ఆర్ రవీందర్, హెచ్ఎం ఎం వీరన్న, జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్, సి ఎ ఎన్ వాణి, రేషన్ డీలర్ నరసింహారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది మంద ఉపేందర్, తేజావత్ మోహన్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవస్థానంలో పదవీ విరమణ పొందిన వారిని కొనసాగించవద్దు

- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి
- దేవస్థానం డీఈఓకు వినతి పత్రం అందించిన గుట్ట బిఆర్ఎస్ నేతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** యాదగిరిగుట్ట దేవస్థానంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి కొనసాగించవద్దని కోరుతూ బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు శనివారం యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన కార్యాలయంలో దేవస్థానం డిఇఓ భాస్కర్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల పదవీ విరమణ చేసిన కొందరు ఉద్యోగులను తిరిగి వారి సర్వీసును కొనసాగిస్తున్నారని ఇది సరి అయింది కాదని అన్నారు. పదవి విరమణ చేసిన వారిని తిరిగి కొనసాగించకూడదని అన్నారు. దీని వల్ల దేవస్థానానికి నష్టం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా ఉన్నత చదువులు చదువుకొని అన్ని అర్హతలు ఉన్న అనేక మంది నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో అలాంటి నిరుద్యోగులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా దేవస్థానంలో కింది స్థాయిలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగులను వారి వారి అర్హతల మేరకు ప్రమోషన్లపై పైస్థాయికి తీసుకోవాలని అన్నారు.పదవీ విరమణ పొందిన వారిని తిరిగి కొనసాగించడం వల్ల కిందిస్థాయిలో పనిచేస్తూ అన్ని అర్హతలు ఉన్న వారికి సరైన అవకాశాలు రావని అన్నారు. వారికి నష్టం జరుగుతుందని ఇది సరైనది కాదని అన్నారు . పదవి విరమణ చేసిన వారిని వారి సర్వీస్ ను పొడిగిస్తూ తిరిగి కొనసాగిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు .ఈ సందర్భంగా వారు డిఈఓ భాస్కర్ శర్మతో మాట్లాడుతూ ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొంతమంది ఉద్యోగులను తిరిగి పదవి విరమణ తర్వాత కూడా వారి సర్వీసును కొనసాగించడం తగదని , ఈ విషయాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని వారు భాస్కర్ శర్మను కోరారు. ఈ విషయాన్ని తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని బి ఆర్ ఎస్ నేతలకు దేవస్థానం డిఇఓ భాస్కర్ శర్మ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు దేవపూజ అశోక్, ముక్కెర్ల సతీష్ యాదవ్ , పాండవుల భాస్కర్ గౌడ్ , బండి వాసు, వాసం రమేష్, దండే బోయిన వీరేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం , కొన్యాల నర్సింహారెడ్డి, కంసాని స్వామి , పాండురాజు ఉప్పలయ్య, బండ రామస్వామి, భక్త కన్నప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సహ విద్యను అభ్యసించిన మిత్రుల ఆర్థిక సహకారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందినటువంటి సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ గత కొన్ని రోజుల క్రితం బైకు యాక్సిడెంట్ అయ్యి చనిపోవడం జరిగింది. ఆయన తోటి చదువుకున్నటువంటి తోటి విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్ బ్యాచ్ వాళ్లు 76,500 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పల్లెర్ల గ్రామ ప్రజలు సంఘ పాక నవీన్ కుటుంబానికి మా వంతు సహాయం చేస్తామని చెప్పి 53,500 రూపాయలు ఇవ్వడం జరిగింది.గ్రామ పంచాయతీ గ్రూపు నుండి వచ్చినటువంటి డబ్బులు మరియు నవీన్ క్లాస్మేట్స్ ఇచ్చినటువంటి డబ్బులు మొత్తం ఒక లక్ష 30 వేల రూపాయలు సంఘ పాక నవీన్ వాళ్ళ భార్య సంఘపాక సంధ్య మరియు వాళ్ళ పిల్లలకు డబ్బులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవికుమార్,మోత్కూర్ శేఖర్, తండా మల్లేష్, సంఘ పాక సతీష్, నాయిని రామ్మోహన్ రెడ్డి,సంఘ పాక నరసింహ, మేడి చంద్రయ్య, వస్తుపుల వెంకటయ్య, వస్తుపుల నరసింహ, సంఘ పాక ఎల్లమ్మ, సంఘ పాక జయమ్మ, మేడి శ్రీనివాస్, వస్తుపుల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన ఎస్.కె చాంద్ సార్**

**అక్షరం ఆర్టికల్ ఫోటో రూపంలో అందించిన డాక్టర్ అశోక్**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని డాక్టర్ చెరుకు సుధాకర్ ని సాల్వతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపినారు రామన్నపేట తెలంగాణ ఉద్యమకారులు ఎస్కే చాంద్ సార్ ఆధ్వర్యంలో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేసి అక్షరం ఆర్టికల్ చెరుకు సుధాకర్ జీవిత చరిత్రను రాసిన డాక్టర్ అశోక్ కుమార్ తో కలిసి వారికి అందజేసినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నకిరేకంటి అశోక్ బి.లింగంగడ్డం యాదగిరి నాగబాబు మధు ముక్కామల శ్రీనివాస్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్లో ఉన్న ఆలేరు మండల వ్యాప్త ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** ఆలేరు మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆలేరు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట, ఆలేరు మండలం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపి,వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగా ఆలేరు మండల సిపిఎం కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు మండలం వ్యాప్తంగా ఉన్నటువంటి లో లెవెల్ కాజ్ వే లను హై లెవల్ బ్రిడ్జిలుగా మార్చాలని, ఆలేరు నుండి కొలనుపాకకు వెళ్లే దారిలో హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని, ఆలేరు నుండి మంతపురికి వెళ్లే దారిలో ఉన్నటువంటి లో లెవెల్ కాజ్ వే లను హై లెవల్ బ్రిడ్జిలుగా మార్చాలని,అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరి పత్తి మొక్కజొన్న మరియు ఇతర పంటలకు ఎకరాకు 20000 రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు యూరియా కొరతను నివారించాలని, గుండ్ల గూడెం నుండి పెంబర్తి గేటు వరకు ఉన్న పాత జనగాం హైవే దారి పూర్తిగా గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున ఈ రహదారిని మరమ్మత్తులు చేయాలని, ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తూ పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందించాలని, ఆలేరు నుండి సాయి గూడెం మదనపల్లి ,కొల్లూరు, తూర్పు గూడెం ,గొలను కొండ వరకు బీటీ రహదారిని ఏర్పాటు చేయాలని, ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేయాలని , మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని, గ్రామాల్లో కోతుల కుక్కల బెడద లేకుండా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభల ద్వారా మంజూరు చేయాలని, ఇంకా పెండింగ్లో ఉన్నటువంటి ప్రజల భూ సమస్యలు అన్నింటిని భూ భారతి ద్వారా తక్షణమే పరిష్కారం చేయాలని, మండల వ్యాప్తంగా త్రీ పేజ్ విద్యుత్తు లో ఓల్టేజ్ లేకుండా సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు , పిక్క గణేష్ ,సత్య రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు చౌడబోయిన యాదగిరి, సిపిఎం సీనియర్ నాయకులు గ్యార భాస్కర్, చెక్క పరుశరాములు, కొండం సుధాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట మండలంలోని పలు గ్రామాల ఓటర్ జాబితాలో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పలు గ్రామాల్లో 20 సంవత్సరాల నుండి ఓటు హక్కు లేని వారికి బయట నివాసం ఉంటున్న వారికి గ్రామాలలో ఓటు హక్కు కల్పించడం జరిగింది అలాగే ఒక వార్డులో ఉన్నటువంటి ఓటర్లను మరో వార్డుకు బదిలీ చేయడం ఒక కుటుంబంలోని ఓటర్లు పలు వార్డులలో ఉండడం. ఆరేడు సంవత్సరాల నుండి వివాహం అయినవారికి గ్రామాలలో ఓటు హక్కు ఉండడం వారి అత్తగారింటి వద్ద కూడా ఓటు హక్కు ఉండడం ఒక్కొక్క ఓటర్కు రెండు మూడు ఓట్లు ఉండడం అర్హులైన వారికి ఓటు హక్కు లేకపోవడం ఇలా చాలా గ్రామాలలో ఓటర్ జాబితా సక్రమంగా లేదని కావున ఓటర్ జాబితాను సవరించి అనర్హులను ఓటర్ జాబితా నుండి తొలగించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కోనూరు ముత్తయ్య ఆవుల శ్రీధర్ నాయకులు పులిపలుపుల వీరస్వామి ఎడ్ల రామచంద్రారెడ్డి గడ్డం యాదగిరి రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# సిపిఎస్ రద్దుకై మహాధర్నాను విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 30:** సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న చేపట్టనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను ఉపాధ్యాయ మిత్రులందరు విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ నర్సింహులపేట మండల బాధ్యులు ఎర్ర పూర్ణచందర్ కోరారు.శనివారంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అందరికీ శాపం గా మారిన సిపిఎస్ (కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్) విధానాన్ని రద్దు చేసి అందరికీ ఓపి ఎస్ వర్తింపజేయాలని శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై ఇందిరా పార్కులో చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయ మిత్రులందరు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ,రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి,జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,జయపాల్ రెడ్డి, జగన్,ఉగ్ర రాములు,కూన నరేందర్ సికిందర్ తదితరులు ఉన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం

- ఏర్పాటు చేసిన రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో, తేదీ. 30.08.2025 శనివారం, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఏ. రాములు అధ్యక్షతన వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితాపై సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో పిహెచ్డీ పట్టాను పొందిన వారికి సన్మాన కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలో అత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రంపై మరియు పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్డీ పట్టాను పొందిన సందర్భంగా శనివారం రోజున వారికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి మరియు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలు ఉంటే తెలపండి: ఎంపీడీవో పి రాధిక



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు30:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలపాలని ఓటర్ జాబితా రూపొందించబడుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు నాయకులు తదితరులు ఉన్నారు.

# బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**- మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**







**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా చిన్న కొర్పుల్ గ్రామం లోని బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజలో భాగంగా గణపతిని ప్రతిష్టించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ యూత్ ఆహ్వానం మేరకు తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడం సుధాకర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం కొనసాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొయ్యడ సరిత–అనిల్, నిర్వహణలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది, బాల గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యుల కు గణపతి విగ్రహ దాత మేడి మానస– నాగరాజ్ తెలుగు పండిట్, శివ, సుశాంతు లు, లడ్డు దాత కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం , బాల గణేష్ యూత్ సభ్యులు కొయ్యడ రితీష్, ఇండ్ల అనిరుద్ (కన్ని )లింగాల పృద్వితేజ్ ల తోపాటు , పాల్గొన్న వారు కొయ్యడ అనసూయ–వెంకన్న, కొయ్యడ లచ్చమ్మ - సాంబమూర్తి , ఇండ్ల ఉప్పమ్మ –పాపయ్య, ఇండ్ల ఏకామ్రం - ఉమా , ఇండ్ల స్వాతి –సతీష్, లింగాల స్వప్న– వెంకన్న లు పాల్గొన్నారు.

## గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కునూరు ముత్తయ్య- ప్రమీల దంపతులు, అంతటి రాజేష్ అర్చన దంపతులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో గణపతి పూజా కార్యక్రమంలో టిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కునూరు ముత్తయ్య- ప్రమీల దంపతులుఅంతటి రాజేష్- అర్చన దంపతులు కునూరు శివరాం ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ గ్రామ ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యంగా ఆనందంగా. సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

## డోర్నకల్ నూతన సీఐగా చంద్రమౌళి నియామకం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 30:** డోర్నకల్ పోలీస్ స్టేషన్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చంద్రమౌళిని నియమిస్తూ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన చంద్రమౌళి తాజాగా శాంతి భద్రతల విభాగానికి బదిలీ అయ్యారు,ఈ సందర్భంగా సిఐ చంద్రమౌళి మాట్లాడుతూ డోర్నకల్ పిఎస్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను ఏలాంటి భయాందోళన చెందకుండా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యలకు చట్టం ద్వారా పరిష్కారం చూపిస్తామని సీఐ తెలిపారు.డోర్నకల్ పిఎస్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, తదితర అక్రమ దందాలను ప్రజల సహకారంతో నిర్మూలిస్తామని సిఐ వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ ని డోర్నకల్ పిఎస్ పరిధి లోని సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పని ప్రదేశంలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి

**చట్టాలు ప్రజా ప్రయోజనార్థం ఉంటాయి వాటిని దుర్వినియోగం చేయరాదు**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:**మహిళలందరికి పని ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు, కార్మికులు ప్రజలందరి ప్రయోజనార్థమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని అంతటి గొప్ప చట్టాలు మనకు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. శనివారం రోజున ఆక్షన్ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో జరిగిన ఇంటర్ఫేస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలందరికి రక్షణ కోసం, అభివృద్ధి, సాధికారత కోసం అనేక చట్టాలు పాలసీలు ఉన్నాయని వీటన్నింటి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోష్ చట్టం 2013 క్యాంపెన్లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు మనజిల్లాలో జరుగుతుండటం ఇందుకోసం ఆక్షన్ఎయిడ్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పోష్ చట్టం నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని సంస్థల్లో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేస్తున్నమని ఇందులో ఇప్పటికే సుమారు నూటయాభైకి పైగా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు. ఆశా వర్కర్లందరు గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు.జిల్లాలలో ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నుండి మొదలు జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు మాట్లాడుతూ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలని ఇందుకోసం అంతర్గత మరియు స్థానిక కమిటీలు బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. ఈఅవగాహన



కార్యక్రమంలో ఆక్షన్ఎయిడ్ అంతర్గత కమిటీ సభ్యురాలు వందన మాట్లాడుతూ దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా ఆక్షన్ఎయిడ్ వంద మిలియన్ మహిళలకు ఈచట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా అసంఘటిత రంగ మహిళా కార్మికుల సంక్షేమం, సాధికారత, అభివృద్ధి మరియు రక్షణను కాంక్షిస్తూ ఆక్షన్ఎయిడ్ పని చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం మనోహర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యశోద, ఆశా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వీణ, సిడిపిఓలు శైలజ, జ్యోస్నా, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల, డీ ఎల్ ఎస్ ఏ అద్వకేట్స్ రాజశేఖర్ ప్రసంగించగా ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు రమేష్, భూమిక, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి యశోద, హర్ష, సఖి సెంటర్ ప్రతినిధులు మరియు వివిధ శాఖల అంతర్గత కమిటీ సభ్యులు పిలుపు జనార్ధన్, సామాజిక సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, రమేష్ కోటి, అందే సాయి, పాల్గొన్నారు.

# సేవాదళ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్‌లో 42% రిజర్వేషన్ అమలు

**చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి చిత్రపటాలకు పాలు పూలతో అభిషేకాలు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ 42%బీసీ రిజర్వేషన్ ఆమోదిస్తూ ఎన్నికల కమిషన్ కు పంపియ్యడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చిత్రపటాలకు పాలు పూలతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి దేశంలో బడుగు బలహీన వర్గాలు ప్రజలు రాజకీయంగా విద్యాపరంగా ప్రభుత్వ ఉద్యోగాలలో వాళ్ల జనాభా ప్రకారం వాళ్లకు రిజర్వేషన్ ఇవ్వాలని 2023 ఎన్నికల కామారెడ్డి ప్రచార సభలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 42% బి సి రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా వ్యవహరిస్తూ నేడు నిర్వహించిన రాష్ట్ర కేబినెట్ లో పాత రిజర్వేషన్లు రద్దు చేస్తూ 42% రిజర్వేషన్ ఆమోదిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపడం హార్షనీయమని అన్నారు. ఇది బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా స్పష్టమైన సామాజపరమైన అంశం అని రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కావు, కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి కోసం రిజర్వేషన్లను ఆపేయాలని ఆలోచనతో కుల మతపరమైన విద్వేషాలు సృష్టిస్తున్నాయని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటూ ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్ పార్టీ 42% అమలు చేసి తీరుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు గొర్రెటంకల శివశంకర్, పడిగెల ప్రదీప్,విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, ఓబిసి జిల్లా అధ్యక్షులు కొత్త బాల్రాజ్, బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్, సిసెల్ రాష్ట్ర కార్యదర్శి పులిగిల్ల బాలయ్య , అమానతుల్ల షాది ఖానా చైర్మన్ ఎజాస్, సాదం బాలమల్లేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, విశ్వబ్రాహ్మణ సంగం కానుగంటి ప్రేమ్ కుమార్, జిల్లా మేర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మరికుక్కల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కోట స్వామి, సాల్వేర్ ఉపేందర్, రాజేష్, టౌన్ సెక్రటరీ సేవాదళ్ ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ కాలియా నాగరాజ్, తదితరులు పాల్గొనడం జరిగింది.




# మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

- **స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 30:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని వెంటనే సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో స్థానిక ఎమ్మెల్యే అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యలు డిమాండ్ చేశారు.శనివారం మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మహాధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజు, రాజయ్యలు మాట్లాడుతూ 37 గ్రామ పంచాయతీలు ఉన్న వలిగొండ మండలంలో అనేక ప్రజా సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయని ప్రజలు ఆ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామ పంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించిన ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో వారు సమస్యల్ని పరిష్కారం చేయలేకపోతున్నారని వెంటనే మండలంలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని భీమ లింగం కత్వపై బ్రిడ్జిని నిర్మిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించిన నేటికీ బ్రిడ్జి మంజూరు చేయకపోవడం వల్ల పరిసర గ్రామాల ప్రజలు అకాల వర్షాలు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణంపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రొద్దుటూరు నుండి వర్కట్పల్లికి వెళ్లే మూసిపై హైలెవెల్ బ్రిడ్జి లేక గ్రామానికి చెందిన అనేక మంది నిరుద్యోగులు వివిధ పరిశ్రమల్లో పనిచేయడం కోసం వెళుతున్న సందర్భంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని 20 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే దీనిపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీ మీదుగా వెళ్లే భీమ లింగం కాల్వపై నూతన బ్రిడ్జిలను ఇరువైపులా గోడలను నిర్మించాలని, భీమలింగం ఆసిఫ్ నగర్ కాలువల్లో చేరిన గుర్రపుడెక్క ఆకును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.వలిగొండ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్య సేవలను అందించాలని, రెడ్లరేపాక,పులిగిల్ల గ్రామాల్లో ఉన్న పల్లె దావకానాలకు నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. మొత్తం 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్కూరి రామచందర్, కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య,కవిడే సురేష్, కల్కూరి ముత్యాలు,బూడిద మణెమ్మ, మండల నాయకులు చీరక శ్రీశైలం రెడ్డి,రాధారపు మల్లేశం,పలుసం స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి,కర్నాటి మత్స్యరాణి,శీలం ఇందిర, చేగురి నగేష్,దొడ్డి బిక్షపతి,కొండూరు సత్తయ్య,తుమ్మల నర్సిరెడ్డి, సలిగంజి రాజయ్య,రేపాక ముత్యాలు,మెట్టు రవీందర్ రెడ్డి, సంగపాక బిక్షం,గూడూరు వెంకటరెడ్డి, ఉండాటి పాపయ్య, కందకట్ల సాయి రెడ్డి,ఆకుల మారయ్య,చేగురి నరసింహ, ద్యాన బోయిన యాదగిరి,ఎర్వ వెంకటేశం, గుమ్మడి యాదిరెడ్డిలు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట మండల వ్యాప్తంగా అపరిస్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించి అనంతరం ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేదని బస్సులో రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి నూతన పెన్షన్ అందలేదని అనేకమంది పెన్షన్ అందక ఎదురుచూస్తున్నారని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెంటనే వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు. రామన్నపేట ను నియోజకవర్గంగా పునర్నిర్మించాలని, డివిజనల్ స్థాయి ప్రభుత్వ ఆఫీసులో తరలిపోకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్లుగి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, ఎండి రషీద్, వేముల సైదులు, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, కూనూరు మల్లేశం, గంగాదేవి మల్లేశం, పావిరాల మత్స్యగిరి, కొమ్ము అంజమ్మ, జోగుల ధనలక్ష్మి, గంటపాక శ్రీకృష్ణ, పాశం రాంరెడ్డి, ఆముద ఆంజనేయులు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా వ్యవస్థతో సురక్షితం: శంషాబాద్ డిసిపి రాజేష్

- రూ. 3.50 లక్షల విలువైన సిసి కెమెరాలను ప్రారంభించిన పోలీసులు
- నిఘా నీడలో కంసాన్ పల్లి
- గ్రామంలో అక్రమాలు అరికట్టడమే లక్ష్యం - మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి
- కార్యక్రమానికి హాజరైన ఏసీపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, రూరల్ సీఐ నర్సయ్య






**తొలి అక్షరం/ఫరూక్ నగర్, ఆగస్టు 30:** సొంత ఖర్చులతో దాదాపు 3 లక్షల 50వేలు రూపాయలతో తన సొంత గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి సామాజిక సేవలను పోలీస్ శాఖ అభినందించింది. శనివారం మండలంలోని కంసాన్ పల్లి గ్రామానికి పండుగ రోజుగా చెప్పుకోవచ్చనీ డిసిపి రాజేష్ తెలిపారు. షాద్ నగర్ నియోజక వర్గం గ్రామాలలో ఏ నాయకుడు చేయనటువంటి సాహసం కంసాన్పల్లి ముద్దుబిడ్డ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేయడం శుభసూచకం అని పలువురు కొనియారు. గ్రామంలో సొంత ఖర్చులతో దాదాపుగా 3,50,000 రూపాయల వరకు నిధులు వెచ్చించి గ్రామం మొత్తంలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కాకుండా దాని పూర్తి బాధ్యత తానే ముందుండి చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అధికారం లేకపోయినా గ్రామం మీద మమకారంతో ఎంతటి అభివృద్ధికైనా వెనకాడకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ గ్రామాన్ని షాద్ నగర్ నియోజకవర్గంలో కంసాన్పల్లి గ్రామాన్ని ముందు ఉంచడం జరుగుతుంది కాబట్టి ఇట్లాంటి నాయకుడు దొరకడం కంసాన్పల్లి గ్రామం చేసుకున్నటువంటి అదృష్టంగా చెప్పుకోవచ్చు ఈ యొక్క సీసీ కెమెరాలు ఓపెన్ చేయడానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజేష్ విచ్చేయడం జరిగింది. రాజేశ్ మాట్లాడుతూ కంసాన్పల్లి గ్రామంలో ఇకపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్రమాలు దోపిడీలని అరికట్టే విధంగా పోలీసు వాళ్లకు సహకరిస్తూ తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన నరేందర్ రెడ్డి గారిని అభినందించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలకు యువకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్, రూరల్ సీఐ నర్సయ్య, ఎస్సై శరత్, పెద్దలు శేఖర్, రాములు నాయక్, వహాబ్, వార్డు మెంబర్లు బాలవర్ధన్ రెడ్డి , చింతకింది నర్సింలు, వెంకటయ్య, యాదయ్య, తుపాకుల తిరుపతయ్య, కాకరజాల మల్లేష్, బాల్రాజ్, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, తోట రమేష్, రామస్వామి, విజయ్, అజయ్, సాయి, చెన్నయ్య ,కారోబార్ నరసింహులు, కాకజాల కృష్ణయ్య, జి నర్సింలు ,బి రాజు, ఆవ వెంకటేష్, యాదయ్య, అంజయ్య ,చంద్రశేఖర్, నర్సింలు గౌడ్ ,ఎం చెన్నయ్య, బైండ్ల శివ, మిద్దె కృష్ణయ్య, జి రాజు, ఏ నర్సింలు, డాక్టర్ యాదయ్య, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువు దూరం చేసే కుట్ర


- ఇక్కడ నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం





**తొలి అక్షరం/కొందుర్గు, ఆగస్టు 30:** కొన్ని చిన్న చిన్న సాకులు చూపిస్తూ కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని ప్రజాసంఘాలు గళమెత్తాయి. కొందుర్గు మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా బేటాయించి ఇక్కడ నుండి తరలించవద్దని నిరసన తెలిపారు.ఇప్పటికే విద్యలో చాలా వెనుకబడిపోయిందని, ఇక్కడి నుండి తమ ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తే పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల పట్ల ఆసక్తి కలిగిన స్థానికులు మాట్లాడుతూ ...స్వార్థపరులు సృష్టించిన చిన్న చిన్న సమస్యలను బూచిగా చూపించి గురుకుల బాలుర పాఠశాలను తరలించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడితే వారి చదువుపై ప్రభావం పడుతుందని, బలహీన వర్గాల పిల్లలకు ఇది తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం.కానీ ఇక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయి. ఉన్న సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి కానీ పాఠశాలను తరలించడం అనవసరమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో రేపు కొందుర్గు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ....గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ఈ ప్రాంతం ముందే వెనుకబడింది. విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అధికారులే, విద్యను దూరప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గురుకుల బాలుర పాఠశాలను మండల కేంద్రంలోనే కొనసాగించాలంటూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. దర్శన్, నిరటి రాజు , శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ సవరణకు సమయం ఇవ్వాలి





## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైస్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలి

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ఉన్నవారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు ఉండవా..?

## వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు

## పొలిటికల్ పార్టీల సమావేశంలో బిఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ డిమాండ్

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, ఆగస్టు 30:** గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు తయారు చేస్తున్న ఓటర్ లిస్టు సవరణ మరియు అభ్యంతరాల కొరకు ఫరూక్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో బీఎస్పీ , కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ , సిపిఎం, తెలుగుదేశం, తదితర పార్టీల ప్రతినిధులు హాజరై సమావేశంలో పాల్గొని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ లిస్ట్ సవరణ విషయంలో పలు సూచనలు చేశాయి, ఈ సందర్భంగా బిఎస్పి నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైస్ ఓటర్ లిస్టు ఉచితంగా అందజేయాలని , వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవని, అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసిన వయోజనులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారి ఓట్లు గల్లంతై అసలు ఓటు ఉందా లేదా అనే అయోమయంలో ఉన్నారని తెలిపారు, ప్రజాస్వామ్యం బలోపేతానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు వినియోగించుకోవాలని , ఇప్పటికి కొంత మంది 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడంలో బిఎల్ఓ విఫలమయ్యారని తెలిపారు, వెలిజర్ల, కమ్మదనం గ్రామాలలో ఓటర్ల లిస్టులో గందరగోళం పరిస్థితి అయోమయంలో ఉందని, ఒక్క దగ్గర ఉండాల్సిన ఓట్లు వేరొక చోట ఓట్లు ఉన్నాయని, పక్కవార్డులో ఓటేసిన ఓటరు తన వార్డులో అభివృద్ధి చేయమని గెలిచిన పక్క వార్డు ప్రతినిధిని అడగగలరా అని ప్రశ్నించారు, అందుకు ఉదాహరణగా అధికారులకు సాక్ష్యంగా చూయిస్తూ వెలిజర్ల గ్రామపంచాయతీ ఎనిమిదో వార్డ్ లో ఉండాల్సిన ఓటర్లు పదో వార్డులోకి తప్పుగా లిస్ట్ అయ్యాయని , పదవ వార్డ్ ఓటర్ లిస్ట్ లో ఓటర్ సంఖ్య 2331 నుండి 2348 వరకు ఓటర్లందరూ గతంలో ఏడో వార్డుకు చెందినవారని, ప్రస్తుతం ఆరో వార్డులోకి వెళితే, ఆ ఓటర్లు పక్క వార్డులోకి వెళ్లకుండా, ఏకంగా రెండు వార్తలు దాటుకొని పదో వార్డులోకి ఎలా జంప్ అయ్యారో తెలియజేయాలని అధికారులను డిమాండ్ చేశారు, ఇలా తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్ట్ ను పెట్టుకొని , ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమన్నారు, పంచాయతి సెక్రటరీలను బిఎల్ఓ లను ఆయా గ్రామంలో ఉన్న ప్రజలకు తరఫున పనిచేస్తున్న రాజకీయ పార్టీల నేతలతో సమావేశం అయ్యుంటే ఈ ఓటర్ లిస్టు లో తప్పులు జరుగుండేవి కావని తెలిపారు, ఇప్పటికైనా ఓటర్ లిస్టును సరిచేసి, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడానికి ఓటర్ల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, సిపిఎం పార్టీ నాయకులు%లా%. శీను నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాట్లవత్ లక్ష్మణ్ నాయక్, బిఎస్పీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్లో మోడల్ ఎలక్షన్స్

- స్కూల్ ప్రధానోపాధ్యాయులు చేరాలు.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్లో మోడల్ ఎలక్షన్ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సిహెచ్ చేరాలు మాట్లాడుతూ ఓటు హక్కు ను వినియోగించుకోవడం, ప్రజాస్వామ్య పద్ధతిని తెలుసుకోవడం, భావితరంలో నాయకత్వ లక్షణాల స్ఫూర్తిని పెంచే విధంగా పాలన విధానాన్ని అర్థం చేసుకోవడం కొరకు నమూనా ఎలక్షన్స్ నిర్వహణలో పాఠశాల హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎన్నిక కు గాను ఎన్నికలు పాఠశాల ప్రధానాచార్యులు మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి . పాఠశాలలోనే భావి భారత పౌరులు నిర్మాణం జరుగుతుందని, పాఠశాలలోనే సమాజం పట్ల అవగాహన కల్పించే విధంగా అన్ని అంశాలను అవగాహన కలిగించేటట్టుగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు ఆర్ డి ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుంది అని ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చేరాలు వివరించారు..

# షాద్ నగర్‌లో వేగంగా అభివృద్ధి

**సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ**

**సీఎంను కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డిల వినతి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌తో పాటు పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూర్ పరిగి షాద్ నగర్ ఎమ్మెల్యేలు కలిసి ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలను వినతిపత్రం ద్వారా అందజేశారు .తాండూర్, పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాలకు సంబందించిన రహదారులు మరియు పలు అభివృద్ధి పనుల గూర్చి సహాచర ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డితో కలిసి అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ వినతిపత్రం అందజేసినట్టు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలియజేసినట్టు పేర్కొన్నారు.

# బీసీ కాలనీలోని గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా పూజా కార్యక్రమంలో చల్లా రఘుత్తమం రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సూర్య థియేటర్ వెనగల బీసీ కాలనీలో బీసీ కాలనీ పౌరుడు పొట్లపల్లి వీరస్వామి ఆహ్వానం మేరకు ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లారగొత్తన్న రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి యాదవ్, పొట్లపల్లి వీరస్వామి, తాళ్ల పెల్లి భాస్కర్ ,వనం ఏకాంతం రామారావు ,లచ్చులుపాల్గొన్నారు.



# అగ్నిని పూజించే హిందూ సాంప్రదాయ ఆచారం హోమం

● శివ భారత్ గణేష్ మండపంలో గణపతి హోమం

● గణపతి హోమం కార్యక్రమాన్ని నిర్వహించిన శివభారత్ గణేష్ మండల్ యూత్ అసోసియేషన్ సభ్యులు ● సర్వ మానవాళి సంక్షేమాన్ని, అభ్యున్నతిని కోరి చేసేదే హోమం.... టాప్ సన్ వెంకటేష్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 30:** హోమం ప్రధానంగా హిందూ మతంలో ఆచరించే ఒక వేద అగ్ని ఆచారం, ఇందులో దేవతలను ప్రార్థించడానికి, పర్యావరణాన్ని శుద్ధి చేయడానికి మరియు ఆధ్యాత్మిక యోగ్యతను పొందడానికి పవిత్ర అగ్నికి అర్పణలు ఉంటాయి . అగ్నిని పూజించే పురాతన భారతదేశంలో ఉద్భవించిన ఈ ఆచారంలో, వేద పురోహితులు శుద్ధి, శ్రేయస్సు మరియు ఆధ్యాత్మిక వృద్ధి వంటి ప్రయోజనాల కోసం మంత్రాలను జపిస్తూ నెయ్యి, ధాన్యాలు మరియు ధూపం వంటి ప్రతీకాత్మక త్యాగాలు చేసి హోమం నిర్వహిస్తారని శివభారత్ యూత్ గణేష్ మండల్ టాప్ సన్ వెంకటేష్ అన్నారు. శివ భారత్ యూత్ అసోసియేషన్ గణేష్ మండలి వారు గత 41 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో చేస్తూ ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా గణపతి హోమాన్ని నిర్వహించారు. గణపతి హోమంలో యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో, వేద పురోహితుడు కృష్ణ శర్మ వేదమంత్రాలతో అగ్నిని శుద్ధికరణ చేసి నెయ్యి ధాన్యాలు హవన సామాగ్రి గింజలు హోమంలో వేసి, అందరి విఘ్నాలను తీర్చే వినాయకున్ని హోమ దేవతగా ఆహ్వానించి, అగ్నిదేవుని ఆహ్వానించి సర్వ మానవాళి సంక్షేమాన్ని అభివృద్ధిని కోరి, ఆధ్యాత్మిక వృద్ధి, శుద్దీకరణ, శ్రేయస్సు, ప్రాయశ్చిత్తం కలిగే విధంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమం అనంతరం గణపతిని ప్రార్థించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి మండపంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలో శివ భారతి యూత్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొని, మండపంలోని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమం






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 30:** శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సమాచార కమిషన్ బృందం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పివి శ్రీనివాస రావు, మోహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించి మొక్క నాటారు. అనంతరం జిల్లాలోని పిఐఓస్, ఏపీఐఓస్, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పౌర సమాచార అధికారులు సహాయ పౌర సమాచార అధికారులకు అవగాహన కల్పించి అట్టి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుందని తెలియజేశారు. సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారులు చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను సహృదయంతో వారి అర్జీలను స్వీకరించి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని, అందుకు సంబంధించి వారి సిబ్బందిని కూడా చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేసే వారి పట్ల కూడా ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం సమాచార కమిషన్ ముందుకు వచ్చిన జిల్లాకు సంబంధించి (12) శాఖలు, (115) అప్పీలు నలుగురు కమిషనర్లు ప్రత్యేకంగా అప్పిల్లను పరిష్కరించారు. అధికారులు అప్పిల్లకు సంబంధించిన దస్త్రాలను రాష్ట్ర సమాచార కమిషన్ ముందు సమర్పించి వారి వాదనలను వినిపించారు. తద్వారా అప్పీల్లన్నీ పరిష్కరించారు.



# రాఘవేంద్ర కాలనీలో ఘనంగా విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు

● విఘ్నాలను తొలగించే ఆ గణనాధునికి వేల వేల దండాలు ● ఆ ఏకదంతునికి ఘనంగా మూడో రోజు పూజ కార్యక్రమాలు ● గణపతి పూజ నిర్వహించిన బైరమోని మహేష్-లతా దంపతులు ● మరియు బైరమోని నరేష్ - ఆర్తి దంపతులు ● పాల్గొన్న రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 30:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం షాద్నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో గల రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద స్థానిక జర్నలిస్ట్ బైరమోని మహేష్ కుమార్– లతా దంపతులు, మరియు బైరమోని నరేష్ కుమార్– ఆర్తి దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు పూజా కార్యక్రమాలు రాజశేఖర్ శర్మ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఆ గణపయ్యను స్మరిస్తూ ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఆయన చల్లని చూపులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని. నవరాత్రి ఉత్సవాలను ఇలాంటి విగ్నాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజలు జరగాలని అలాగే మంచి వర్షాలు కురుస్తున్న ఈ శుభ సందర్భంలో పచ్చని పాడిపంటలతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని మనసా వాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు వినోద్ కుమార్, నర్సింలు టీచర్, యాదయ్య టీచర్, వెంపటి పాండు, కాశన్న టీచర్, రఘునందన్ రెడ్డి, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు సుజీవన్, సీనియర్ టిఆర్ఎస్ చెట్ల నరసింహ ముదిరాజ్, బైరమోని సంతోష్ కుమార్,క్యాసెట్ శ్రీనివాస్, గుడ్డు యాదవ్, కండక్టర్ వెంకటేష్, సల్ల మహేష్ ముదిరాజ్, బచ్చలి నరేష్ ముదిరాజ్,చెట్ల కృష్ణా ముదిరాజ్, భూపాల్ రెడ్డి, శ్రీధర్,రవి టీచర్, ట్యాంకర్ నరసింహ,రమేష్, సీనియర్ జర్నలిస్ట్ బాలు ఎస్బి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 30:** శనివారం రాత్రి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం, దామరవంచ గ్రామంలోనీ గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆకస్మికంగా తనిఖీ చేశారు,వసతి గృహంలోనీ డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి యొక్క విద్యా సామర్ధ్యాలను పరిశీలించారు,ప్రభుత్వం అందిస్తున్న నూతన డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతుల ద్వారా పిల్లల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాయులు పక్కాగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతీ సబ్జెక్టుల వారిగా బోధనలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి వారికి అవసరం ఉన్న వైద్య సేవలు అందించాలన్నారు, టైం టేబుల్ ప్రకారం తరగతులు, పరీక్షలు నిర్వహించాలని, డైట్ మెనో పక్కాగా అమలు చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, పరిసరాలను నిత్యం సానిటేషన్ నిర్వహించాలన్నారు, ప్రస్తుతం వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు, విద్యా తో పాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు,ప్రత్యేక అధికారులు తమ పర్యటన షెడ్యూల్లో వసతి గృహాలలో తనిఖీలు చేయాలన్నారు,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు, నిత్యం వసతి గృహంలో ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని సూచించారు,

# రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రన్న ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 30:** ఇటీవల మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) ప్రథమ రాష్ట్ర మహాసభలలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన పాయం చిన్న చంద్రన్న రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.దేశ వ్యాపితం గా సుమారు లక్ష సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం తన మహాసభలను జరుపుకుంది.33 మందితో మహాసభ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ మహాసభలలో మొదటి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత ఎనిమిది సంవత్స రాలుగా జిల్లా రాష్ట్ర ఆలిండియా స్థాయి రైతాంగ పోరాటాలలో చురుకుగా కీలకంగా పనిచేస్తున్న చంద్రన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై తమ సంఘం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి రైతాంగ పోరాటాలకు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైతాంగానికి రాతపూర్వకంగా హామీలు ఇచ్చిన మోడీ ప్రభుత్వం వాటి అమలులో శ్రద్ధ చూపటం లేదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణము ముసాయిగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సిసిఐ) చే రైతు పంటను కొనుగోలు చేపట్టకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పటం తదితర రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు తీవ్రతరం చేయాలని అన్నారు.రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత మోడీ ప్రభుత్వ వైఫల్యమైన అని ఆరోపించారు.421 హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో చేతులెత్తేసిందని ఆరోపించారు. హామీల అమలు కోసం రైతాంగం ప్రజానీకం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఇదే అంశాలపై రాష్ట్ర మహాసభలు తీర్మానాలు చేయడం జరిగిందని వాటి అమలుకు పూనుకోవాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆఫీసుల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 30:** గౌరవనీయులైన ప్రధాన కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌కి విషయము: మహబూబాబాద్ జిల్లాలో ఐడిఓపి జిల్లా కార్యాలయాల సముదాయము) లో ఉన్న అన్ని కార్యాలయంలలో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచార బోర్డులు ఏర్పాటు వేయుటకు మరియు సెక్షన్ 4 (1Xబి)ని ప్రదర్శించి వేయుటకు విజ్ఞప్తి.సందర్భము జిల్లా కలెక్టర్ కి తేది 4.8.2029 మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి తరుపున సమాచార బోర్డులు ఏర్పాటు చేయించుటకు సమర్పించిన విజ్ఞాపనపై విషయానుసారముగా తమకు మనవి చేయునది ఏమనగా మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఐ డిఓపి (సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయము) లో కొన్ని కార్యాలయాలలో నేటి వరకు కూడా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచార బోర్డులు ఏర్పాటు చేయలేదు: ఈవిషయమై మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి తేదీ 1.8.2025న ఐ డి ఓసి లోని అన్ని కార్యాలయాలను ప్రత్యక్షంగా పరిశీలించగా సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం బోర్డులు అనేక కార్యాలయంలలో ప్రదర్శించబడని విషయం తెలిసినది, సందర్భం (1) ప్రకారం జిల్లా కలెక్టర్ గారికి వినియోగదారుల సంక్షేమ మండలి తరపున తేది: 4.8.2025 న ప్రజావాణి లోనూ మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఇన్ వార్డ్ సెక్షన్ లోను తేదీ 7.8.2025 న జిల్లా లోని అన్నీ కార్యాలయాలలో సమాచార బోర్డు లు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేయడమైనది. కానీ నేటి వరకు కూడా అనేక కార్యాలయాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయించలేదు.కావున పై విషయాలను పరిశీలించి మహబూబాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం సమాచార బోర్డులు ఏర్పాటు చేయుట మరియు సిక్షన్ 4 (1) (బి)ని ప్రదర్శించే విదంగాను తగు చర్యలు గై కోన గలరని తమరికి మనవి చేయు చున్నాము.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ కమల




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 30:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన అధ్యాపకురాలు కమల ఆధ్వర్యంలో తెలుగుభాషాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పూర్ణవిద్యార్థి చెస్ క్రీడాకారుడు వానరసి జగన్ విచ్చేసారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సరస్వతే శేచేవి చిత్రానికి ప్రధాన అధ్యాపకులు పూల మాల వేసి సరస్వతీ ప్రార్థనతో కార్యక్రమన్ని ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలోలు నిర్వహించారు. భాష భాష గొప్పదనాన్ని, గిడుగు వెంకట రామమూర్తి గారి భాషాకృషిని ప్రిన్సిపాల్, తెలుగు అధ్యాపకులు, విద్యార్థులు తమ ప్రసంగం ద్వారా తెలియపరచారు. పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్తులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ , ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ తెలుగు శాఖ అధ్యక్షుడు డా. యస్ రవిప్రసాద్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.సి.శాంతి, అర్థశాస్త్ర అధ్యాపకులు డా . సత్యనారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు జి. జ్యోతి, భౌతికశాస్త్ర అధ్యాపకులు దేవయ్య , వాణిజ్యశాఖ అధ్యాపకులు జయ, కామర్స్ అధ్యాపకురాలు అనురాధ, అరుణ, సుష్మ,యాదగిరి, చామంతి, తెలుగు అధ్యాపకులు కృష్ణవేణి మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 30:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్ నగర్ లో గణితము, చరిత్ర సబ్జెక్టులలో ఒక్కొక్కటి చొప్పున అతిధి ఆధ్యాపక ఖాళీలు ఉన్నవని ప్రిన్సిపల్ డాక్టర్ కమల తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్ధులు సంబంధిత సబ్జెక్టులలో 50% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండవలెను. ఇతరులు సంబంధిత సబ్జెక్టులలో 55% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండవలెను. Ph.D, NET, SLET, SET అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగిన అభ్యర్థులు 2/9/2025 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో 3/9/2025 రోజు మౌఖిక పరీక్ష నిర్వహించబడును.

# జిల్లాలోకి అక్రమ మార్గాల్లో నకిలీ మందులు, విత్తనాలు...

● నకిలీ దందాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం.

● మూలంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

● AIUKS తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి వెంకన్న.

**తొలి అక్షరం/గోదావరిఖని,ఆగస్టు30:** జిల్లాలో నకిలీ మందుల వ్యాపారం యదేచ్చగా సాగుతున్నది క్వింటాలుకు కేవలం కొన్ని వందల రూపాయలకు కొనుగోలు చేసే నాసిరకం మందులను,కొన్ని వేల రూపాయలకు అమ్ముకుంటూ వ్యాపారులు లక్షల్లో, కోట్లలో లాభాలు గడిస్తున్నారు.ఇంకొందరు అయితే ఏకంగా సబ్ డీలర్ గా అవతారం ఎత్తి నకిలీ మందులను సిండికేట్ గా ఏర్పడి ఫర్టిలైజర్ షాపులకు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో డీలర్ నెలకు లక్షల్లో టర్నోవర్ చేస్తున్నారు.పెద్ద డీలర్ల నుంచి చిన్న దుకాణాలకు,అక్కడి నుంచి గ్రామాల్లోని ఏజెంట్లకు ఈ నకిలీ మందులు చేరి,చివరికి అమాయక రైతు చేతికి చేరుతున్నాయి.అర్హత లేని షాపులు పుట్టగొడుగుల్లా జిల్లాను దాటి మండలం,గ్రామాల్లోకి ప్రవేశించాయి.దింతో నకిలీ ఎరువులపై వ్యవసాయ శాఖ అధికారుల నిఘా కొరవడింది .క్షేత్రస్థాయిలో తనిఖీలు తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టడం,నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో నకిలీ దందా పెరిగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో నకిలీ ఎరువుల బెడద తమకు మరింత భారాన్ని మోపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున వెంటనే నకిలీ విత్తనాలు , మందులు అరికట్టాలని లేనిచో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల మూలంగా అనేక ప్రాంతాల్లో పంట నష్టం జరిగింది. వెంటనే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనావేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. గోదావరి పరివాహక ప్రాంతం వెంట ఉన్న రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు వీరిని ఆదుకోవడానికి శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# వృత్తికి అంకితమైన ఉద్యోగి ఫహిం సేవలు మరువలేనివి...

● పదవీ విరమణ చేసిన ఉద్యోగి ఫహింకు


వీడ్కోలు పలికిన జిల్లా పంచాయతీ సిబ్బంది.

**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్టు30:** వృత్తిని దైవంగా భావించి నలభై సంవత్సరాల పాటు నిబద్ధతతో విధులు నిర్వర్తించిన సీనియర్ అసిస్టెంట్ ఎం.ఎ. ఫహింకు డివిజనల్ పంచాయతీ ఆఫీస్, కరీంనగర్ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా పంచాయతీ ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆగస్టు 30శనివారం రోజున పదవీ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ ఆఫీసులోని ఉన్నతాధికారులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఫహిం అంకితభావం, నిజాయితీ, మరియు సహోద్యోగులతో ఆయనకున్న మంచి అనుబంధాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

# ఈ పాపం ఎవరిది?









● అవగాహన సదస్సులు ఎక్కడ?

● మండల వ్యాప్తంగా కోడై కోస్తున్న బెల్ట్ షాపులు ● తాగిన మైకంలో మూసిలో దూకిన వ్యక్తి ● అధికారులకు కంటికి నిద్ర లేకుండా చేసిన ఈ పాపం ఎవరిది?





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** రామన్నపేట మండలం మండల వ్యాప్తంగా యువత చెడుదారులకు అలవాటు పడుతూ ప్రాణం అంటే లెక్క లేకుండా తాగిన మైకంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు వారి యొక్క బంగారు జీవితాన్ని మధ్యలోనే కోల్పోతున్నారు దీనికి గల ప్రధాన కారణం మండల వ్యాప్తంగా 400కు పైగా బెల్ట్ షాపులు గ్రామాల్లో విచ్చలవిడిగా ఏరులై పారుతున్న మద్యం దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వం విద్యా వైద్యం కన్నా గ్రామాల్లో బెల్ట్ షాపులకే ఎక్కువ ప్రియారిటీ ఇచ్చింది యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయకుండా వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగాలు ఏర్పాటు చేయకుండా ఫ్రీ పథకాల పేరుతో యువత పక్కదారి పట్టడానికి ప్రధాన కారణమైంది నేటికైనా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులను తొలగించి యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి వారికి స్వీయ ఉపాధి కల్పించే అవకాశాలు ఏర్పాటు చేస్తే ఎంతోమంది యువకుల ప్రాణాలను రక్షించుకోవాల్సి వస్తుంది కానీ గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం అన్ని రకాల అధికారులతో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి యువతను చెడు మార్గంలో చూడాల్సిన బాధ్యత ఉంటుంది కానీవిద్యా వైద్యం పైన ఫోకస్ చేయకుండా ఫ్రీ పథకాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తుంది మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు చేయవలసిన కొన్ని కార్యక్రమలుముఖ్యంగా లక్ష్మాపురం శోభనాదీపురం గ్రామంలో గ్రామంలో పక్కనే ఉన్న ఏరు వలన సుమారు 60 నుంచి 120 ట్రాక్టర్లు కేవలం అక్రమ ఇసుక పైన మాత్రమే ఆధారపడి ఉన్నారు అక్రమ ఇసుక రవాణాలో ఏ ప్రభుత్వం ఉన్నా షాడో ప్రజా ప్రతినిధుల పాత్ర ముఖ్యంగా ఉంటుంది స్థానిక మండల స్థాయి ప్రతి అధికారికి ఆ షాడో ప్రజా ప్రతినిధి నుంచి ఆ అధికారులకు చూసి చూడనట్లు ఉండాలని చెప్తుంటారు ఎవరైతే అధికారి కచ్చితంగా పనిచేస్తారు వారిని ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయవలసి వస్తుంది ఇక్కడ యువత చదువులను మధ్యలో ఆపేసి అక్రమ ఇసుక ట్రాక్టర్లు తోలడం ద్వారా రోజు ఖర్చులు వచ్చే విధంగా చూసుకోవడం ద్వారా ప్రతి ఒక్క వారికి లంచం ఇవ్వడం వారికి అలవాటుగా మారి వారు ఏ గ్రామానికి అయితే ఇసుక తీసుకువెళ్తారు ఆ గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం తీసుకొని తిరిగి మళ్లీ ఇసుక రేవు కి వెళతారు కేవలం అక్రమ ఇసుక రవాణా ద్వారా ఫ్రీ డబ్బులు ఎక్కువ రావడం ద్వారా యువత చెడు మార్గానికి అలవాటుకు ప్రధాన కారణం కేవలం..

# వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

**డాక్టర్ సత్య శారద కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్**



**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా లోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకే ఎం, ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్ ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం వరంగల్ కలెక్టరేట్ చాంబర్లో డాక్టర్ సత్య శారద కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతలో జరిగినది. ముందుగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికి పరిష్కార మార్గాలను తెలిపారు. సికే ఎం ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగ మించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్లు కొరత ఉండటం వలన సేవలు అందించ డానికి అంతరాయం జరుగుతున్నది అందు వలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టను, మత్తు డాక్టర్లను డిప్యూటీషన్ పైన సీకే ఎం లో పని చేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఎం జి యం ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారితో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించా లని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు డిపార్ట్మెంట్ సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించినారు. ఎవరైనా సమయపాలన పాటించ కుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున అట్టి ఇన్ఫారాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు.ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వారికి తగిన వైద్య సేవలు అందించాల ని, జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సమన్వయంతో పనిచేసి సమయ పాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి, సీకే ఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఏడుగురు మావోయిస్టుల లొంగుబాటు





**తొలి అక్షరం/ములుగు జిల్లా ఆగస్టు 30 :** ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో సిఆర్పీఎఫ్ 39 వ బెటాలియన్, జిల్లా పోలీస్ బలగాల సమన్వయంతో చేపట్టిన పోరుకన్నా ఊరు మిన్న- మన ఊరికి తిరిగి రండి ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఫలితంగా మరోసారి ఏడుగురు మావోయిస్టులు పోలీసుల సమక్షంలో లొంగిపోయి జన జీవన ప్రవంతిలో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ ములుగు జిల్లా పోలీసుల ముందు మొత్తం 7 మంది సీనియర్ మావోయిస్టు కేడర్లు లొంగిపోయారు. వారిలో ఒకరు ఏరియా కమిటీ మెంబర్ (ఏసీఎం), ముగ్గురు పార్టీ మెంబర్లు,1 ఆర్పీసి అధ్యక్షుడు,1 సిఎన్ ఎం సభ్యుడు,1 మిలీషియా సభ్యుడున్నట్లు తెలిపారు. లొంగిపోయిన పేర్లు థాటి ఉంగి అలియాస్ రాజే,కొడ్మే సుక్కు, సోడి భీమ అలియాస్ దీపా, కుంజం వరలక్ష్మి, పద్దం జోగ, కొర్సా పాయికి, సోడి ఆదమ ఉన్నట్లు తెలిపారు. అరణ్య ప్రాంతాల్లో కొనసాగుతున్న ఆపరేషన్లు, పలు సార్లు నిర్వహించిన కూంబింగ్, పోలీసుల పోరుకన్న ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి కార్యక్రమంలో పురోగతి తో ప్రభుత్వ పునరావాస పథకాలకు ఆకర్షితులై మావోయిస్టులు లొంగి పోయినట్టు తెలిపారు. 2025 సంవత్స రంలో ఇప్పటి వరకు 80 మంది మావోయిస్టులు లొంగుబాటు జరిగినట్లు,11 ఏసీఎం లు,25 డివిసిఎం లు, 29 ఆర్పీసీ లు,7 సి ఎన్ ఎం సభ్యులు లొంగి పోయారని ఎస్పీ తెలిపారు. లొంగుబాటు చేసిన ఈ 7 గురు మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ.25 వేల రూపాయల ప్రోత్సాహకం తో పాటు, ప్రభుత్వ పునరావాస పథకాల ప్రకారం గరిష్టంగా రూ.7 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వారి కుటుంబాలకు పునరావాసానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రాణాల విలువను గుర్తించిన మావోయిస్టులు ఇప్పుడు శాంతి యుత జీవనానికి అడుగు పెడుతున్నారని, ప్రభుత్వం, పోలీసు లు ఎల్లప్పుడూ వారితో ఉన్నారని, అడవిలో తుపాకీ పట్టుకోవడం కన్నా సమాజంలో శాంతి జీవితం మేలని వారికి అర్థమైందని, మిగతా మావోయిస్టులు కూడా సమాజంలో కలిసిపోవాలి అని ఎస్పీ పిలుపునిచ్చారు.